
గెలిచిన క్రీడాకారులకు బహుమతులు అందిస్తున్న అతిథులు

ఏకగ్రీవాలతో కానరాని సందడి!

ఇచ్చోడ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మొదటి విడత ఎన్నికల నేపథ్యంలో ఇచ్చోడ మండలంలోని చించోలి, సల్యాద, దరంపూరి గ్రామాలలో ఎన్నికల సందడి కరువైంది. ఆ పంచాయతీల్లో ఎస్టీ మహిళా రిజర్వేషన్ రాగా.. చించోలి సర్పంచిగా పెందూర్ కవిత, దరంపూరి సర్పంచిగా సోయం మోతీబాయి, సల్యాద సర్పంచిగా తొడసం జంగుబాయిల ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. ఈ గ్రామాలల్లో ఉన్న 8 వార్డుల్లో అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికవడంతో అక్కడ ఉపసర్పంచి ఎన్నికను అధికారులు కానిచ్చేశారు. దీంతో ఈనెల 11న జరిగే ఎన్నిక ప్రక్రియ ఆ ఊరిలో లేకుండా పోయింది. దీంతో ఆ గ్రామాల్లో ప్రచారం లేదు. ఎన్నికల సందడి లేని గ్రామాలుగా నిలిచాయి.


ఇచ్చోడ మండలంలోని చించోలి గ్రామం

ఇంటర్‌లో వంద శాతం ఫలితాలు సాధించాలి

» జిల్లా మాధ్యమిక విద్యాశాఖ అధికారి గణేష్

బజార్‌హత్నూర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కళాశాలల్లో నిర్ణీత సమయంలో సిలబస్, ప్రాక్టికల్స్ పూర్తి సన్నద్ధతో విద్యార్థులను ఇంటర్‌లో వంద శాతం ఫలితాలు సాధించేలా దృష్టి సారించాలని జిల్లా మాధ్యమిక విద్యాశాఖ అధికారి జాదవ్ గణేష్ అన్నారు. బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సునీల్‌కు, అధ్యాపకులకు తగిన సూచనలు చేశారు. ఈ నెలలో నిర్వహించే ఫోర్త్ యూనిట్ టెస్ట్ పరీక్షల కోసం విద్యార్థులను సన్నద్ధం చేయాలని, స్లో లెర్నర్ విద్యార్థులకు స్టడీ అవర్స్‌తో ముందుకు తెసుకెళ్లాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెరుగైన ఫలితాల సాధనే లక్ష్యంగా అధ్యాపకులు దృష్టి సారించాలన్నారు. విద్యార్థులు సిలబస్‌పై సందేహాలను ఇప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలన్నారు. కళాశాలలో పునర్నిర్మాణ పనులను ఈ సందర్భంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నవీన్ రెడ్డి, జ్ఞానేశ్వర్, హైమద్, రామారావు, ప్రదీప్, వనజ, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న డీఐఈవో జాదవ్ గణేష్

రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీల్లో ఓవరాల్ చాంపియన్ హైదరాబాద్

» నాల్గో స్థానానికి పరిమితమైన జిల్లా క్రీడాకారులు

ఆదిలాబాద్ టౌన్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని ఓక్లే ఇంటర్నేషనల్ స్కూల్‌లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలు మంగళవారం ముగిశాయి. జిల్లాలో తొలిసారిగా రాష్ట్రస్థాయి పోటీలు చేపట్టగా.. క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వయస్సు ప్రకారం గ్రూపులుగా విభజించి వివిధ విభాగాల్లో పోటీలను జరిపారు. ఇందులో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన వారిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కాగా పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌గా హైదరాబాద్ నిలవగా... ఆ తర్వాత స్థానాల్లో రంగారెడ్డి, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలు నిలిచాయి. ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్విమ్మింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాయిని రవికుమార్, కొమ్ము కృష్ణతో పాటు ప్రముఖ వైద్యులు క్రాంతి కుమార్, జిల్లా గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి కోరెడ్డి పార్థ సారథి, ఆదిత్య ఖండేష్కర్, బారే శ్రీధర్, రాజు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందచేసి అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో జాతీయ స్థాయి క్రీడల్లోనూ రాణించి సత్తా చాటాలని అతిథులు ఆకాంక్షించారు. అలాగే, తొలిసారి జిల్లాకేంద్రంలో రాష్ట్రస్థాయి పోటీలను విజయవంతంగా పూర్తి చేయడంలో సహకరించిన ప్రతీఒక్కరికి వారు ధన్యవాదాలు తెలిపారు.


భీంపూర్‌లో రూట్ మార్చ్ చేస్తున్న పోలీసులు

భీంపూర్‌లో రూట్ మార్చ్

భీంపూర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భీంపూర్ పోలీసులు మంగళవారం పిప్పల్కోటి, నిపాని, వాడుర్, అర్లి(టి), తదితర గ్రామాలలో శాంతి భద్రతల కోసం రూట్ మార్చ్ చేశారు. ప్రజలంతా ఎన్నికల నిబంధనలు పాటించి సహకరించాలని ఈ సందర్భంగా ఎస్సై విక్రమ్ కోరారు. అంతేకాకుండా పంచాయతీ ఫలితాల కూడా విజయోత్సవాలు నిర్వహించ వద్దని గుర్తు చేశారు. నిబంధనలను అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఈ రూట్ మార్చ్‌లో ఏఆర్ పోలీసులు, తదితరులు ఉన్నారు.


రాజురాలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

సికిల్ సెల్ నిర్ధారణ శిబిరం

నేరడిగొండ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని రాజూరా గ్రామంలో మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సికిల్ సెల్ (రక్త హీనత) నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామస్తులకు వ్యాధిపై అవగాహన కల్పించి, రక్త నమూనాలను సేకరించారు. ఈ శిబిరంలో మొత్తం 80 మంది గ్రామస్తులకు సికిల్ సెల్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ ఏ. సంతోష్, (ఎంఎల్‌హెచ్‌పీ) భీమరాజు, హెల్త్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, ఆశా కార్యకర్త లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో గెలిచేందుకు అభ్యర్థులు పోటాపోటీ ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపిస్తున్నాయి. మంగళవారంతో తొలివిడత ఎన్నికల ప్రచారం ముగిసింది. మరో 24 గంటల్లో తొలివిడత ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రారంభంకానుంది. తొలి విడత కింద 6 మండలాల పరిధిలో 166 గ్రామ పంచాయతీలు, 1390 వార్డు మెంబర్ స్థానాలకు గురువారం ఎన్నికలు జరగనున్నాయి. దీంతో అభ్యర్థులు ఓటర్ల మద్దతు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు.



తగ్గేదే లే...

ఓటర్ల మద్దతు కోసం దేనికైనా సిద్ధమంటున్న అభ్యర్థులు

» సొంతంగా మేనిఫెస్టోలను రూపొందిస్తూ.. ప్రచారం
» ఒప్పంద పత్రాలు, బాండ్ పేపర్లను రాసి ఇస్తున్న వైనం
» వివిధ రకాల ప్రలోభాలతో ఓటర్లకు ఎర
» ప్రశాంతంగా ముగిసిన తొలివిడత ఎన్నికల ప్రచారం

ఆదిలాబాద్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల్లో ఓట్లను రాబట్టేందుకు అభ్యర్థులు దేనికైనా తగ్గేదే లేదంటున్నారు. అప్పులు చేసి మరీ ఎన్నికల్లో నెగ్గేందుకు సిద్ధమవుతున్నారు. తొలివిడత ఎన్నికలు జరిగే గ్రామాల్లో అభ్యర్థులు చివరి ప్రయత్నాలు చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న అభ్యర్థులు ప్రధాన పార్టీల మద్దతుతో గెలిచేందుకు ప్లాన్ చేస్తున్నారు. మద్దతు ఇచ్చి గెలిపిస్తే ఊరిని బాగు చేస్తామని హామీలు గుప్పిస్తున్నారు. అయితే గత పక్షం రోజులుగా సాగిన మొదటి విడత ఎన్నికల ప్రచారం మంగళవారంతో ప్రశాంతంగా ముగిసింది.

స్థానిక సమస్యలపై ఫోకస్

పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులందరూ స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నారు. ముఖ్యంగా మురుగునీటి కాలువల నిర్మాణం, సీసీ రోడ్లు, విద్యుత్ దీపాలు, పారిశుధ్యం, అసంపూర్తిగా ఉన్న ఆలయాలు, కుల సంఘ భవనాల నిర్మాణం పనులపై హామీలు ఇస్తున్నారు. అలాగే తమను గెలిపిస్తే గ్రామాల్లో చేపట్టే పనులకు సంబంధించిన వివరాలను సోషల్ మీడియాలో జోరుగా వైరల్ చేస్తూ ప్రచారం చేసుకుంటున్నారు. కొన్ని గ్రామాల్లోనైతే గెలిచిన తర్వాత చేపట్టే పనులపై ఏకంగా మేనిఫెస్టోనే తయారు చేస్తూ ప్రకటిస్తున్నారు. ఓటర్లను నమ్మించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. పార్టీల మద్దతుతో అభివృద్ధి చేస్తామని ప్రకటిస్తున్నారు. మరికొందరు స్వతంత్రంగా ఎన్నికల్లో పోటీ చేస్తూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. పల్లెలను తాము బాగు చేస్తామని, అభివృద్ధి బాటలో నడిపిస్తామని వాగ్దానాలు చేస్తున్నారు.

నోటి మాటలు వద్దు

గ్రామాల్లో అభ్యర్థులు నోటి మాటలపై నమ్మకం లేదంటూ ఓటర్లు ఒప్పంద పత్రాలను రాసుకుంటున్నారు. దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని.. నోటి మాటనే ఇవ్వకుండా కొన్ని గ్రామాల్లో అభ్యర్థులు ఒప్పంద పత్రాలను సైతం రాసి ఇస్తుండడం విశేషం. తాము సర్పంచ్, వార్డు మెంబర్‌గా ఎన్నికైన తర్వాత నిర్ణీత వ్యవధిలో సమస్యలను పరిష్కరించే బాధ్యత తీసుకుంటామ ని ఒప్పంద పత్రాలను రాసి ఇస్తూ.. వాటినే కరపత్రాలుగా పంపిణీ చేస్తున్నారు. ఏళ్లుగా నెలకొన్న - మిగతా 6లో


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఏటీడీవో సదానందం

కొమురం భీం ప్రాంగణంలో రాష్ట్ర ఖోఖో జట్లకు శిక్షణ ప్రారంభం

ఉట్నూర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనే తెలంగాణ పురుషుల సీనియర్, జూనియర్ ఖోఖో జట్ల శిక్షణ శిబిరం మంగళవారం మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ప్రారంభించారు. ఏటీడీవో సదానందం, జిల్లా క్రీడల అధికారి కోరెడ్డి పార్థసారథిలు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం శుభపరిణామం అన్నారు. ఉట్నూర్‌లో జాతీయ స్థాయిలో పాల్గొనే ఖోఖో జట్టుకు శిక్షణ కల్పించే అవకాశం కల్పించిన ఖోఖో రాష్ట్ర సంఘ కార్యదర్శి కృష్ణమూర్తికి ధన్యవాదాలు తెలిపారు. ఈ శిక్షణ శిబిరం ద్వారా గిరిజన క్రీడా పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను మెరుగు పరుచుకునేందుకు ఈ శిబిరం దోహద పడుతుందన్నారు. క్రమశిక్షణతో శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పక్షం రోజుల శిక్షణ శిబిరం ముగిసిన తర్వాత జూనియర్ ఖోఖో జట్టు బెంగళూరులో, సీనియర్ ఖోఖో జట్టు హనుమకొండలో నిర్వహించే జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో రాష్ట్రం నుంచి పాల్గొంటారన్నారు. రాథోడ్ ఉత్తమ్, కోచ్‌లు శివకృష్ణ, రాజ్‌కుమార్, శేఖర్‌లు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

మావల, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): జిల్లాలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొంటున్న ఎన్నికల సిబ్బందికి పోలింగ్ కేంద్రాల్లో సరైన సౌకర్యాలు కల్పించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బి.విఠల్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్రా నవీన్ యాదవ్‌లు కోరారు. మంగళవారం అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీ) రాజేశ్వర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా గర్భిణులను, చంటి పిల్లల తల్లులను, మెడికల్ లీవులో ఉన్న ఉపాధ్యాయులను, ఆరోగ్య సమస్యలు ఉన్న ఉపాధ్యాయులను చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల విధుల నుంచి తప్పించాలని, సెలవు రోజుల్లో ఎన్నికల విధుల్లో పాల్గొన్న సిబ్బందికి సీసీఎల్ మంజూరు చేయాలని కోరారు.


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు


చలిమంటలు కాగుతున్న ప్రజలు

గజ.. గజ..

» జిల్లాలో 6.3 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత
» మున్సిపల్ కార్మికులు, చిరు వ్యాపారుల ఇక్కట్లు
» ఉదయం నుంచే చల్లటి ఈదురు గాలులు

ఆదిలాబాద్ అర్బన్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): గత వారం రోజులుగా వాతావరణంలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. దీంతో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోయి చలి తీవ్రతతో జనం గజగజ వణికిపోతున్నారు. యేటా డిసెంబరు రెండో వారం నుంచి జిల్లాలో చలి గాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుంది. డిసెంబరు 1నుంచి రోజురోజుకు ఉష్ణోగ్రతలు పడిపోవడంతో జిల్లా వాతావరణంలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ యేడు వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి జిల్లాను అతలాకుతలం చేశాయి. అలాగే చలి తీవ్రత కూడా ఈసారి విపరీతంగా నే ఉందని వాతావరణ నిపుణులు పేర్కొంటున్నారు. మంగళవారం జిల్లా గరిష్ఠ ఉష్ణోగ్రత 28.8 డిగ్రీల సెల్సియస్ కాగా కనిష్ఠ ఉష్ణోగ్రత 7.7గా నమోదైంది. జిల్లాలో అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు భీంపూర్ మండలం అర్లి(టి) గ్రామంలో నమోదవుతున్నాయి. తాజాగా అర్లి(టి)లో 6.3 డిగ్రీల అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. బజార్‌హత్నూర్‌లో 7.4, తాంసిలో 7.9, ఆదిలాబాద్‌అర్బన్‌లో 8.0, బోథ్ పొచ్చెరలో 8.3, తలమడుగులో 8.5, సాత్నాలలో 8.7 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

తగ్గిన పగటి ఉష్ణోగ్రతలు

గత వారం రోజులుగా జిల్లాలో పగటి ఉష్ణోగ్ర తలు మరింత పడి పోవడంతో చలి తీవ్రత పెరిగి పోయింది. సాయంత్రం 5గంటలకే చల్లటి ఈదురు గాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సాయంత్రం వేళల్లో త్వరగానే పనులను ముగించుకొని ఇంటికే పరిమితమవుతున్నారు. ఉదయం 10గంటల వరకు జనం బయటకు వచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. ప్రధానంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులు, పాల వ్యాపారులు, పేపర్‌బాయ్‌లు చలి తీవ్రతతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఉదయం 5 గంటలకే పట్టణాలకు వచ్చి పాలను విక్రయించుకునే రైతులు గత రెండు, మూడు రోజులుగా 6గంటల తర్వాతనే పాల విక్రయాలు చేస్తున్నారు. అలాగే జిల్లాలోని గిరిజన గ్రామాలలో చలి తీవ్రత మరింత తగ్గిపోతోంది.


పిప్పల్కోటి మోడ్ వద్ద దట్టమైన పొగమంచు

అర్లి(టి)లో అత్యల్ప ఉష్ణోగ్రత

భీంపూర్: మండలంలోని అర్లి(టి) ప్రాంతంలో మంగళవారం 6.3 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. దీనితో ఈ ప్రాంత ప్రజలు చలికి వణికిపోతున్నారు. రాత్రి వేళల్లో చలి మంటలతో ఉపశమనం పొందుతున్నారు. ఈ చలి భయం భయంతో అభ్యర్థులు రాత్రి వేళ ప్రచారాలకు వణికిపోతున్నారు.

బజార్‌హత్నూర్: గత కొన్ని రోజులుగా చలి వణికిస్తోంది. రోజురోజుకు ఉష్ణోగ్రతలు తగ్గుతుండడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో చలి తీవ్రత పెరుగుతోంది. అందుకు ఈదురు గాలులు తోడవడంతో వృద్ధులు, చిన్నపిల్లలు బయటకు వెళ్లాలంటే జంకుతున్నారు. గ్రామాల్లో ఉదయం, రాత్రి వేళల్లో వాడవాడలా చలిమంటలు కాగుతూ కనిపిస్తున్నారు. మరికొంత కాలం చలి తీవ్రత కొనసాగే అవకాశం ఉందంటున్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షి షా


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడుతూ..

విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలి

» ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్
» నార్నూర్, గాదిగూడ మండలాల్లో రాజర్షి షాపర్యటన
» పోలింగ్ కేంద్రాల్లో సిబ్బందికి పలు సూచనలు

నార్నూర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం నార్నూర్, గాదిగూడ మండలాల్లో పలు అభివృద్ధి కార్య క్రమాలను పర్యవేక్షించారు. విద్య, సంక్షేమం, ఎన్నికల ఏర్పాట్లు వంటి విభాగాల్లో జరుగుతున్న పనుల పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. నార్నూర్ మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థుల పఠన-రాత నైపుణ్యాలను స్వయంగా పరీక్షించారు. పిల్లలతో మాట్లాడి వారి అభ్యాస స్థాయిని అంచనా వేశారు. బోధన నాణ్యతను ఇంకా మెరుగుపర్చాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల హాజరు, బోధన రికార్డులు, తదితర అంశాలను సమీక్షించారు. అనంతరం గ్రామపంచాయతీ ఎన్నికల తొలి విడత నేపథ్యంలో గాదిగూడ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటైన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. తర్వాత కలెక్టర్ గాదిగూడ మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ స్టోర్ గది, వంటశాల, భోజనశాల పరిశుభ్రత, ఆహార నాణ్యతను సమగ్రంగా పరిశీలించారు. కార్యక్రమాల్లో ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, స్థానిక అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

నార్నూర్: జిల్లాలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ఏర్పాట్లను కలెక్టర్ రాజర్షిషా మంగళవారం నార్నూర్ మండలంలో పరిశీలించారు. తాడిహత్నూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు.



ఎన్నికల నియమాలు పాటించాలి

● ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్‌సింగ్ (6వ లో..)

దైవ చింతనతో ప్రశాంతత : ఎమ్మెల్యే

బోథ్, డిసెంబర్ 9(ఆంధ్రజ్యోతి): ప్రతీ మనిషి దైవచింతన అలవర్చుకోవాలని దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పేర్కొన్నారు. మంగళవారం నిగిని గ్రామ పంచాయతీ పరిధిలోని కైలాస్‌టేకిడి గుట్టలపై వెలసిన నర్మదేశ్వరుని మహిమ ఎంతగానో ఉందన్నారు. ఐదు రోజుల నుంచి కార్యక్రమాలు నిర్వహించడం ఈ ప్రాంతమంతా దైవచింతనతో నిండిపోయింది అన్నారు. ఎంతో మంది భక్తులు దైవదర్శనం చేసుకుని పులకించి పోయారని పేర్కొన్నారు. వచ్చిన భక్తులకు లింబాజి మహారాజ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ సర్పంచ్‌లు సురేందర్ యాదవ్, శ్రీధర్‌రెడ్డి, తదితరులున్నారు.

గ్రామాభివృద్ధికి అండగా ఉంటాను

నేరడిగొండ: మండలంలోని లఖంపూర్ (జి) గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన సెడ్మకి సుజాత గంగాధర్ సోమవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.


లింబాజి మహరాజ్‌తో బోథ్ ఎమ్మెల్యే అనిల్

రవాణా శాఖ అధికారులకు సన్మానం

ఆదిలాబాద్ టౌన్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఏఎంవీఐలను జిల్లా ట్రావెల్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం ట్రాన్స్‌పోర్ట్ అధికారి శ్రీనివాస్, ఏఎంవీఐలు హరింద్రా కుమార్, రంజిత్ కుమార్, నిహారిక, సీనియర్ అసిస్టెంట్ రాథోడ్ జైవంత్‌లను సన్మానించి అభినందనలు తెలిపారు. ఆదిలాబాద్‌లోని ప్రైవేట్ బస్సులకు పార్కింగ్ సౌకర్యం కల్పించేలా కృషి చేయాలని జిల్లా ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి, ప్రధాన కార్యదర్శి శౌకత్‌ఉసేన్ అధికారులకు విన్నవించారు. సభ్యులు అబూ బఖర్, పాష, సుభాష్ ఉరడే, రాకేష్, సదక్ అలీ, చింటు పాల్గొన్నారు.


అధికారులను సన్మానిస్తున్న సభ్యులు



కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకురాలు అల్లూరి కృష్ణవేణి

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

» కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి

నిర్మల్, డిసెంబరు9(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలు మంగళవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మహిళా నాయకులతో కలిసి ఆమె కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీ, పట్టణ అధ్యక్షురాలు వాసవి, ఉపాధ్యక్షురాలు గీత, ఇతర నాయకులు పాల్గొన్నారు.

గ్రంథాలయ చైర్మన్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

నిర్మల్ చైన్‌గేట్: కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలను జిల్లాగ్రంథాలయ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రి, ప్రసూతి ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, మహిళా ఉపాధ్యక్షురాలు కృష్ణవేణి, యువజన సంఘం నాయకులు, తదితరులున్నారు.

సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ



రోగికి పండ్లు అందజేస్తున్న దృశ్యం

ఖానాపూర్: సోనియాగాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ తోట సత్యం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్, మాజీ కౌన్సిలర్ కిషోర్‌నాయక్, నాయకులున్నారు.



ఖానాపూర్‌లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తా

» దస్తురాబాద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గాజర్ల రాజేశం



ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి గాజర్ల రాజేశం

దస్తురాబాద్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : తనను సర్పంచ్‌గా గెలిపిస్తే గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గాజర్ల రాజేశం అన్నారు. మంగళవారం ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రచారంలో చేశారు. గ్రామంలోని ప్రజలను పలుకరించిన అయన గ్రామం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రణాళికా బద్ధంగా పనిచేస్తానని హామీఇచ్చారు. ప్రజాసేవ కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. మహిళల సంక్షేమ కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. పల్లె ప్రగతిలో దస్తురాబాద్ గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని వెల్లడించారు. పంచాయతీ నిధుల వినియోగంలో పారదర్శకతను పాటిస్తూ, ప్రజా అవసరాలను ముందుగానే పరిశీలించి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. గ్రామ అభివృద్ధి కోసం తాను నిస్వార్థంగా పని చేస్తానని పేర్కొంటూ ప్రజల మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. సర్పంచ్ పదవి తనకు బాధ్యతగా కూడిన సేవా అవకాశమని అన్నారు. బ్యాట్ గుర్తు (క్రమ సంఖ్య 03)కు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని కోరారు.

నర్సాపూర్‌ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతా

● కట్కం అజయ్ కుమార్



నర్సాపూర్(జి)లో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ అభ్యర్థి కట్కం అజయ్‌కుమార్

నర్సాపూర్(జి), డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): నర్సాపూర్‌ను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని నర్సాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రముఖ న్యాయవాది, పట్టభద్రుడు కట్కం అజయ్ కుమార్ కోరారు. కట్కం అజయ్ కుమార్ తన ఎన్నిక గుర్తు 'ఉంగరం' (నెంబర్1) ద్వారా ప్రజల్లోకి దూసుకెళ్తున్నారు. తాతగారి అభివృద్ధి, ఆశయాల స్ఫూర్తితో, 14మంది వార్డు సభ్యుల సహకారంతో నర్సాపూర్‌ను నూతన శిఖరాలకు తీసుకెళ్తానని ఆయన ప్రతిజ్ఞ బూనారు. న్యాయవాది కట్కంఅజయ్ పారదర్శక, ప్రణాళిక బద్ధమైన పాలన అందిస్తానని స్పష్టం చేస్తున్నారు. దేవుని చెరువు కట్టను పునరుద్ధరిస్తానని, భూగర్భజలాల పరిరక్షణకు శాశ్వత పరిష్కారం చూపుతానని, జిల్లా పరిషత్ పాఠశాలకు పూర్వవైభవంగా తెస్తానని, స్థానిక ఆసుపత్రిలో 24గంటల వైద్యసేవలు. రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేయడం చేయిస్తానని తెలిపారు. ప్రజలకు మినరల్ వాటర్ సరఫరాచేస్తానని, యువశక్తికి, పెద్దల మార్గదర్శకత్వం తోడైతే నర్సాపూర్ మండలాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ అభ్యర్థి కట్కం అజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ ఉంగరం (నెంబర్ 1) గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

నా అనుభవాన్ని గ్రామ అభివృద్ధి కోసం ఉపయోగిస్తా

» తర్లపాడ్‌లో సర్పంచ్ అభ్యర్థి గోపు రత్నం



గోపు రత్నం, సర్పంచ్ అభ్యర్థి తర్లపాడ్

ఖానాపూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : 25 ఏళ్లుగా రాజకీయ రంగంలో తనకున్న అనుభవాన్ని తర్లపాడ్ గ్రామ అభివృద్ధి కోసం ఉపయోగిస్తానని సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన గోపు రత్నం చెబుతున్నారు. మంగళవారం గ్రామంలో ముమ్మర ప్రచారాన్ని నిర్వహించిన ఆయన కత్తెర గుర్తుకు ఓటేసితనను గెలించాలని కోరారు.తాను గెలిస్తే తర్లపాడ్ చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేసి బతుకమ్మఘాట్ నిర్మాణం చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీనిర్మాణం, గ్రామంలోని నాలుగో తరగతి చదువుతున్న నిరుపేద విద్యార్థులకు సొంత ఖర్చులతో గురుకుల కోచింగ్ ఇప్పిస్తానన్నారు. ఇళ్ల పట్టాల కోసం నిరీక్షిస్తున్న నిరుపే దలందరికీ సంబందిత స్థలం యజమానితో మాట్లాడి పట్టాలు ఇప్పించేందుకు తన వంతుగా సహకరిస్తానన్నారు. హనుమాన్ ఆలయం వద్ద నిరుపయోగంగా ఉన్న మంచి నీటి ట్యాంక్‌ను ఉపయోగంలోకి తేవడంతోపాటు నీటి సమస్య ఎక్కువగా ఉన్న కాలనీలలో ప్రత్యేకంగా బోర్లు వేయించి మంచి నీటిని అందించేందుకు చర్యలు చేపడతానన్నారు. ఎస్సీ కాలనీలో ఎల్లమ్మ ఆలయ నిర్మాణం కోసం ఎంపీ నిధుల నుంచి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయిస్తానన్నారు. ఓంకారేశ్వర, అగ్గిమల్లన్న, బీరయ్య దేవుని ఆలయా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రధాన కాలనీల జంక్షన్‌ల వద్ద హైమస్ లైట్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానన్నారు. చెత్త సేకరణ ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగిస్తామన్నారు.అర్హులైన వారందరికీ పింఛన్లు, రేషన్ కార్డులు, ఇతరత్రా ప్రభుత్వ పథకాలన్నింటినీ అందించేందుకు కృషి చేస్తానన్నారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ క్రీడా సామగ్రిని అందజేస్తూ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనేలా కృషి చేస్తానన్నారు.



భైంసా విజయ్ దివాస్ వేడుకల్లో పాల్గొన్న బీఆర్‌ఎస్ ప్రతినిదుల బృందం

'కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతోనే తెలంగాణ'

భైంసా, డిసెంబరు9(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతోనే అప్పటి యూపీఏ సర్కార్ దిగొచ్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రఏర్పాటు ప్రకటన చేపట్టిందని బీఆర్ఎస్ ముథోల్ సమన్వయ కమిటీ ప్రతినిధుల బృందం పేర్కొంది. మంగళవారం భైంసా బస్టాండ్ ఎదుట బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ అధిష్ఠానం ఆదేశాలకు అనుగుణంగా విజయ్ దివాస్ పేరిట కార్యక్రమం నిర్వహించింది. ఇందులో బీఆర్ఎస్ ముథోల్ ప్రతినిధులు విలాస్ గాదేవార్, లోలం శ్యామ్ సుందర్, పడకంటి రమాదేవి, డా.కిరణ్ కోమ్రేవార్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణరాష్ట్ర సాధన ఉద్యమ చరిత్రలో డిసెంబరు 9 అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజని పేర్కొన్నారు. రాష్ట్ర సాధనలో అమరులైన అందరినీ పార్టీ శ్రేణులు స్మరించుకొని నివాళులర్పించారు. పార్టీ అధినేత కేసీఆర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.

దిలావర్‌పూర్: కేసీఆర్ మార్గదర్శకత్వంలో సాగిన తెలంగాణ ఉద్యమం వల్లే అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిందని బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఎలాల చిన్నారెడ్డి అన్నారు. మంగళవారం దిలావర్‌పూర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ విజయ దివస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఇందులో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి: కలెక్టర్

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం మొదటి విడత ఎన్నికల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అబ్జర్వర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఆరు మండలాల్లో 120 గ్రామ పంచాయతీ స్థానాలకు మొదటి దశ ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. సూక్ష్మ పరిశీలకులు, పీవో, ఓపీవో, ఇతర అధికారులను అవసరానికి అదనంగా నియమించుకోవడంతోపాటు వారికి శిక్షణ ఇచ్చామని వివరించారు. జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం మాట్లాడుతూ మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్నిఏర్పాట్లను పూర్తయ్యాయని, ఓటరు స్లిప్‌ల పంపిణీని పూర్తి చేశామని చెప్పారు. ఎన్నికల ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ చేసేందుకు తగిన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పేర్కొన్నారు. ఎస్పీ జానకీ షర్మిల మాట్లాడుతూ ఎన్నికలకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ

ముథోల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ముథోల్ మండలంలో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ మంగళవారం ముగిసింది. ముథోల్ మండలంలోని మొత్తం 19 గ్రామ పంచాయతీలకు గాను మండలంలోని ఎడ్‌బిడ్‌తండా, విట్టోలి తండా సర్పంచ్ స్థానాలు, అలాగే మండలంలోని 53 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంబంధిత అధికారి ఎంపీడీవో లవకుమార్ తెలిపారు. మొత్తం మండలంలో 166 వార్డులకు గాను 53 వార్డులు ఏకగ్రీవం కాగా, 113 వార్డులకు గాను 325 మంది పోటీలో ఉన్నారు. అలాగే మండలంలోని 19 జీపీలకు గాను 2 జీపీలలో సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా 17 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ స్థానాలకు 55 మంది బరిలో ఉన్నారు. మండలంలో మొత్తం 19 జీపీల సర్పంచ్‌లకు గాను 77, అలాగే 166 వార్డులకు 332 నామినేషన్లు రాగా, మంగళవారం 20 సర్పంచ్‌ల నామినేషన్లు, 7వార్డుల నామినేషన్లు ఉపసంహరణ అయినట్లు అధికారులు ప్రకటించారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

» సబ్‌కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్

భైంసా, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని భైంసా సబ్‌కలెక్టర్ అజ్మీరాసంకేత్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం భైంసా మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య సిబ్బందికి నిర్వహించిన వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు. ప్రజారోగ్యామే పరమావధిగా పెట్టుకొని సేవలందించే పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం తరపున అన్నిరకాల ప్రయోజనాలను కల్పించేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కాశీనాథ్ మాట్లాడుతూ చలికాలంలో వ్యాపించే వ్యాధులు, వాటి నివారణ చర్యలు, పాటించాల్సిన ముందు జాగ్రత్త చర్యలను వివరించారు. పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించి మాత్రలను పంపిణీ చేశారు. ఇందులో మున్సిపల్ టీపీవో అనురాధ, డీఈ సంతోష్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అనీస్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.



కార్మికులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కాశీనాథ్



శివలయం వద్ద హోమం చేస్తున్న భక్తులు

ముగిసిన కైలాస్‌టేకిడి జాతర

బోథ్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మండలంలోని కైలాస్‌టేకిడి ఆలయంపైన ఉన్న శివాలయం వద్ద కొనసాగిన జాతర ఐదు రోజుల పాటు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా యజ్ఞం నిర్వహించి పూర్ణాహుతి కావించారు. వేలాది మంది భక్తులు కొండదిగి శివనామ స్మరణ చేస్తూ వారి వారిలకు బయలుదేరారు. పచ్చని అడవిలో జన సందోహంతో ఉన్న కైలాస్ టేకిడి గుట్టలు నిర్మాణుష్యంగా మారాయి.

భక్తిశ్రద్ధలతో శ్రీరామకోటి ఉత్సవాలు

నేరడిగొండ, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక శివాలయంలో శ్రీరామకోటి ఉత్సవాలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల మధ్య కొనసాగుతున్నాయి. మంగళవారం శివానంద భారతి స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ఆధ్యాత్మిక క్రతువుకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. గత ఆదివారం ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో నిత్యం ప్రత్యేక పూజలు, హోమాలు, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శ్రీరామ నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగుతోంది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుడు ఏలేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉత్సవాలకు విచ్చేస్తున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

ఉద్యోగాల పేరిట మోసం : మహిళ అరెస్ట్

ఆదిలాబాద్ టౌన్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): అమెజాన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ మోసం చేసిన మహిళను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వన్ టౌన్ సీఐ బి.సునీల్ కుమార్ తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాలను సీఐ వెల్లడించారు. ఆదిలాబాద్ పట్టణానికి చెందిన బాధితురాలు కుర్మిల్ల ప్రకాశిత అలియాస్ ప్రణాలీ తన మేనత్త సునిత కుర్మిల్లను సంప్రదించగా.. అమెజాన్ కంపెనీలో చాట్ ప్రాసెసర్ జాబ్స్ ఉన్నాయని, తనకు తెలిసిన నిందితురాలు కొలిపురకు చెందిన తన్నీరు హేమావతి (41) ఉద్యోగాలు కల్పిస్తుందని తెలిపారు. దీంతో ఫిర్యాదుదారుతో పాటు ఆమె స్నేహితులైన, పనికంటివారి సహితి, గుమ్ముల లత వారికి కూడా ఉద్యోగం ఉంటుందని చెప్పడంతో వారు ఉద్యోగం చేయడానికి డబ్బులు ఇవ్వడానికి మే నెలలో అంగీకరించారని తెలిపారు. వీరందరూ కలిసి మే 11న పట్టణంలోని నయారా పెట్రోల్ బంక్ సమీపంలోని ఓ టైలర్ షాప్ పైన ఉన్న ఆఫీస్‌కు తీసుకెళ్లి నిందితురాలు అయిన తన్నీరు హేమావతిని పరిచయం చేసి ఆమెను కన్స్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలని నమ్మించారు. ఉద్యోగం కల్పించకపోవడంతో వారు మోసపోయినట్లు గ్రహించారు. దీంతో హేమావతిపై గత నెల 28న వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో బాధితురాలు కుర్మిల్ల ప్రకాశిత ఫిర్యాదు చేశారు. బాధితులు రూ.2,25,000 మొత్తాన్ని విడతల వారీగా ఇచ్చారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

పెళ్లి పేరిట మోసం : వ్యక్తి రిమాండ్

ఆదిలాబాద్ టౌన్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రేమ పేరుతో ఓ యువతిని మోసం చేసిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఆదిలాబాద్‌కు చెందిన 20 ఏళ్ల యువతిని నిజామాబాద్‌కు చెందిన ఎండీ షోహెబ్ అలీ ప్రేమిస్తున్నానని నమ్మించి తీరా పెళ్లికి నిరాకరించడంతో యువతి బంధువు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎండీ షోహెబ్ అలీను మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి

● ఆదిలాబాద్ డీసీసీ నూతన అధ్యక్షుడు నరేష్ జాదవ్

● జిల్లా కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.. పాల్గొన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



జిల్లాకేంద్రంలో కేక్ కట్ చేస్తున్న నేతలు



నేరడిగొండలో స్వీట్లు తినిపించుకుంటూ..

ఆదిలాబాద్ టౌన్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): తెలంగాణా రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారని డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ అన్నారు. మంగళవారం సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా రవీంద్ర నగర్‌లోని తాత్కాలిక డీసీసీ కార్యాలయంలో వేడుకలను జరిపారు. సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రిమ్స్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేలా స్వరాష్ట్రాన్ని ప్రకటించిన సోనియ గాంధీకి తెలంగాణ సమాజం రుణపడి ఉంటుందని అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు ఉన్నప్పటికీ పీఎం పదవిని చేపట్టలేదని అన్నారు. బీజేపీ మాత్రం రాజకీయాల కోసం మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతోందని ఆరోపించారు. ప్రజల కోసం ప్రాణ త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని హేళన చేస్తూ వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేంద్రంలో తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా క్షేత్రస్థాయిలో ప్రతి ఒక కార్యకర్త పని చేయాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ ఎంపీ సోయం బాపూరావు, బొరంచు శ్రీకాంత్ రెడ్డి, గండ్రత్ సుజాత, సంజీవ్ రెడ్డి, సాజిద్ ఖాన్, గిమ్మ సంతోష్, నగేష్ పాల్గొన్నారు.

నేరడిగొండ: ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జయంతి వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు సోనియా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రఫుల్ చందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో సోనియా గాంధీ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఇందులో మండల అధ్యక్షుడు ఆడే వసంత్ రావు, జిల్లా నాయకుడు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, నాయకులు సంజీవ్, గడ్డం నరేష్ రెడ్డి, రాంలక్ష్మణ్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు, తదితరులున్నారు.

కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ : బోథ్ ఎమ్మెల్యే

బోథ్, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీర్ 11 రోజులు దీక్ష చేసి కేంద్ర ప్రభుత్వాన్ని తలవంచే విధంగా చేయడం జరిగిందని, ఆయన దీక్ష వలన ఈ రోజు తెలంగాణ రాష్ట్రం వచ్చిందని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకు పోయిందన్నారు. కేసీఆర్ దీక్ష వల్ల తెలంగాణ ప్రజలకు మేలు జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలంగాణ తల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్

ఆదిలాబాద్ టౌన్: మలి దశ తెలంగాణ ఉద్యమ ఫలితంగా రాష్ట్ర ఏర్పాటుకు తొలి అడుగుపడ్డ రోజును విజయ్ దివస్‌గా ఘనంగా జరుపుకుంటున్నట్లు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విజయ్ దివస్ వేడుకలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా కేసీఆర్ దీక్షను ప్రారంభించిన తర్వాత డిసెంబర్ తొమ్మిదిన రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు అప్పటి కేంద్రం ప్రకటించడంతో రాష్ట్ర ఏర్పాటుకు తొలి అడుగు పడింది. ఈ నేపథ్యంలో పార్టీ కార్యాలయంలో నేతలతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం చేసి నినాదాలతో హోరెత్తించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అలాల్ అజయ్, సాజిదోద్దీన్, స్వరూప రాణి, దాసరి రమేష్, బుట్టి శివకుమార్, ప్రకాష్, కస్తాల ప్రేమల, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలో కంటి వైద్య శిబిరం

నేరడిగొండ, డిసెంబర్ 9(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నేరడిగొండ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సద్దాం ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలు కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆప్తాల్మాలజిస్ట్ డాక్టర్ లలిత అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ తిరుపతి రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ పవార్ రవీందర్, వైద్య సిబ్బంది అంజలి, వెంకటేష్, మరియు పీహెచ్‌సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



నేరడిగొండ పీహెచ్‌సీలో కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్ సద్దాం

తగ్గేదే లే...

(5వ పేజీ తరువాయి...)

సమస్యలను దూరం చేస్తామని, తమను ఎన్నుకుంటే పల్లెలను పట్టు కొమ్మలుగా తీర్చిదిద్దుతామని ప్రమాణాలు చేస్తున్నారు. కాలర్ పట్టి అడగండి అంటూ నమ్మబల్కుతున్నారు. అంతేకాకుండా ఒక్కఛాన్స్ ఇవ్వండి అంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

కుల పెద్దలతో మంతనాలు

పంచాయతీ ఎన్నికల బరిలోకి దిగిన యువ అభ్యర్థులు గ్రామపెద్దలను ప్రసన్నం చేసుకునేందు కు ప్రయత్నాలు ప్రారంభించారు. పల్లెల్లో స్థానికంగా పట్టున్న పెద్దలను కలుస్తూ వారి మద్దతు కూడగడుతున్నారు. ప్రచార హోరు పూర్తయిన తర్వాత గ్రామపెద్దల ఇళ్లకు వెళ్లి తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. పంచాయతీ ఎన్నికలపై వారితో మంతనాలు జరుపుతున్నారు. ముఖ్యంగా మేజర్ గ్రామ పంచాయతీలలో పెద్దల హవా కొనసాగుతోంది. ఏళ్లుగా స్థానికులతో ఉన్న సత్సంబంధాలను తమకు అనుకూలంగా మలచాలని కోరుతున్నారు. పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు పోటీ పడుతుండడంతో వారి ఇళ్ల వద్ద సందడి కనిపిస్తుంది.

గ్రామాల్లో కిక్కే.. కిక్కు

ఓటర్ల మద్దతు కోసం అభ్యర్థులు గ్రామాల్లో కిక్కేక్కిస్తున్నారు. మందు విందులతో హల్‌చల్ చేస్తున్నారు. ముఖ్యంగా యువ ఓటర్లను ఆకర్షించే విధంగా దావతులు పార్టీలను ఏర్పాటు చేస్తున్నా రు. మందు, విందు దావతులతో పల్లెలు కిక్కుతో ఊగిపోతున్నాయి. అడిగిన వెంటనే దేనికనా ఒకే అంటున్నారు. కొందరతే గోవా ఇతర ప్రాంతాలకు టూర్‌ను ప్లాన్ చేస్తున్నారు. వివిధ రకాల ప్రలోభాలకు గురి చేస్తూ ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. అంతేకాకుండా రాత్రికిరాత్రే ఎన్నికలను తలకిందులు చేసేలా భారీ స్కెచ్ వేస్తున్నారు. ప్రత్యర్థుల ఎత్తుగడలను చిత్తుచేస్తూ ముందుకు వెళ్తున్నారు.

ఎన్నికల నియమాలను పాటించాలి

● ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్‌సింగ్

ఉట్నూర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు ఎన్నికల నియమాలను పాటించాలని ఉట్నూర్ అదనపు ఎస్పీ కాజల్‌సింగ్ అన్నారు. మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల, 200 మీటర్ల వద్ద 163 బీఎన్ఎస్ఎస్ (144సెక్షన్) అమలు ఉంటున్నందున ప్రజల గుమిగూడి ఉండరాదని, గుంపులు గుంపులుగా తిరగరాదన్నారు. సెల్‌ఫోన్లు, వాటర్ బాటిల్స్, ఇంకు బాటిల్స్, పోలింగ్ కేంద్రాలలోనికి అనుమతి లేదన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలన్ పద్ధతిని పాటించాలని, రెచ్చగొట్టే వాక్యాలు, సోషల్ మీడియాలో గొడవలకు దారి తీసేలా పోస్టులు చేసిన వారి పై పోలీసు చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన బయట వ్యక్తులు గ్రామాలలో, ఫంక్షన్ హాల్, లాడ్జ్‌లలో ఉండరాదన్నారు. ఎన్నికల తర్వాత అదే రోజు విజయోత్సవ ర్యాలీలు చేయరాదని, సంబంధిత అధికారుల అనుమతితో నిర్ధారించిన రోజు నిర్వహించుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మండలంలో జరిగే ప్రతీఒక్క గ్రామంలో పోలీసులు సూచించిన నియమాలను పాటించాలని స్పష్టం చేశారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : సీఐ

సిరికొండ: ప్రతి ఒక్కరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇచ్చోడ సీఐ రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని ప్రతి ఒక్క గ్రామంలో పోలీసులు సూచించిన నియమాలను అందరూ పాటించాలని ఆయన తెలిపారు. పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

బోథ్: ఎన్నికల నిర్వహణ సందర్భంగా ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలను పాటించాలని ఎస్సై శ్రీసాయి పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్ల దగ్గర 144 సెక్షన్ అమల్లో ఉంటుందని క్యూలైన్లో ఉండి ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఎవరనా క్యూలైన్ వద్ద నిబంధనలను అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. సోషల్ మీడియా పై గట్టిగా ఉంటుందని ఎవరైనా ఇబ్బందికరమైన పోస్టులు పెడితే కేసులు తప్ప ఉన్నారు.

ఆదర్శ పంచాయతీగా అభివృద్ధి చేస్తా

⏩ ఉట్నూర్ మేజర్ గ్రామపంచాయతీ అభ్యర్థి రాథోడ్ చారులత


ఉట్నూర్ మేజర్ పంచాయతీ అభ్యర్థి చారులత రాథోడ్

ఉట్నూర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీని ఆదర్శ పంచాయతీగా అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి రాథోడ్ చారులత తెలిపారు. ఉట్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తన గుర్తు ఫుట్‌బాల్ అని ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గతంలో ఉన్న పంచాయతీ పాలకులు అభివృద్ధి గురించి ఏ మాత్రం పట్టించుకోక పోవడం వల్ల గ్రామంలో అనేక సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారన్నారు. ఉట్నూర్ పట్టణంలోని అన్ని వీధులలో ఉన్న రోడ్లను మెరుగు పరిచి, ప్రజలకు మంచినీరు అందించడానికి, పట్టణంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తానని, అన్ని వీధులలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తానని, నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి శిక్షణను కల్పించేలా కృషి చేస్తానన్నారు. ఉట్నూర్‌లో వృద్ధులకు, మహిళలకు సహాయ సహకారాలు అందజేస్తాను. అంతే కాక గ్రామంలోని అన్ని కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రజలకు భద్రత కల్పిస్తామన్నారు. ప్రజలకు పారదర్శక పాలన అందిస్తూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తానన్నారు. తన సేవలను ఉపయోగించుకోవడానికి ప్రజలందరు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, అందరి సహకారంతో తనకు విజయం అందించాలని కోరారు.

అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా

⏩ దస్తురాబాద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కొడిమెల లక్ష్మణ్


ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి కొడిమెల లక్ష్మణ్

దస్తురాబాద్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా దస్తురాబాద్ గ్రామ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థి కొడిమెల లక్ష్మణ్ ప్రజలను ఓటు వేయాలని కోరుతూ.. ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. 'ఒక అవకాశం ఇవ్వండి... గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా' అని ఆయన జనాలకు హామీ ఇస్తున్నారు. గ్రామ అభివృద్ధికి పాటుపడాలనే సంకల్పంతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో దిగినట్లు అభ్యర్థి కొడిమెల లక్ష్మణ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ప్రతీ ఇంటిని సందర్శిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి తగిన ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు తెలిపారు. గ్రామఅభివృద్ధి కోసం తనకు అవకాశమిస్తే విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య శిబిరం, విద్యార్థుల కోసం గ్రంథాలయం ఏర్పాటు చేసి గ్రామాభివృద్ధికి తోడ్పడతానని అన్నారు. ఆడబిడ్డ పుడితే ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తానని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చే తీర్పే తాను ముందుకు సాగే దారిని నిర్ణయిస్తుందని, గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఉంగరం గుర్తుకు (క్రమ సంఖ్య 1) విలువైన ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ప్రచారంలో దూసుకెళ్తున్న మర్సుకోల సరస్వతి


లక్కారంలో సర్పంచ్ అభ్యర్థి సరస్వతి తిరుపతి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్

ఉట్నూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్కారం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మర్సుకోల సరస్వతి తిరుపతి ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతున్నారు. మంగళవారం లక్కారం పంచాయతీ పరిధిలోని కేబీనగర్, వేణునగర్, కస్తూరినగర్, నవోదయనగర్, గంగన్నపేట, లక్కారం వీధులలో ఎమ్మెల్యేబొజ్జుపటేల్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తమ అభ్యర్థి సరస్వతి ఎన్నికల గుర్తు టీవీ రిమోట్‌కు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని లక్కారం పంచాయతీ పరిధిలో ఉన్న సమస్యలన్ని పరిష్కరిస్తానన్నారు. లక్కారం ప్రజలు ఎన్నో ప్రజలు రోజులుగా ఎదుర్కొంటున్న శ్మశాన వాటిక నిర్మాణం కోసం వందశాతం కృషి చేస్తానన్నారు. గ్రామంలో అన్ని వీధులలో సీసీ రోడ్లు, మురికి కాలువలు నిర్మించడంతో పాటు మంచినీటి సౌకర్యం కల్పిస్తామని అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన వారిని గెలిపిస్తే ప్రయోజనం ఉండదని ఇది వరకు మర్సుకోల తిరుపతి సర్పంచ్‌గా పని చేయడంతో మంచి అనుభవం ఉన్న సర్పంచ్‌ని ఎన్నుకుంటే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.

ఏకగ్రీవ సర్పంచ్ కాంగ్రెస్‌లో చేరిక


కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న మాడవి లక్ష్మి అనిల్

భీంపూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): భీంపూర్ మండలం జలకోరి ఆదివాసీ గ్రామ ఏకగ్రీవ సర్పంచ్ మాడవి లక్ష్మి అనిల్ సహా వార్డుసభ్యులు మాడవి గోవింద్, దత్తు, లక్ష్మణ్, కేశవ్, అజయ్, రాజులు మంగళవారం మాజీ ఎంపీ సోయం బాపురావు, డీసీసీబీ చైర్మన్‌అడ్డి బోజారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మిఅనిల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఆకర్షితు లై పార్టీలో చేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అన్ను పటేల్, పెంద్యపు కృష్ణ యాదవ్, తదితరులు ఉన్నారు.

ఐదు గ్రామాలు ఏకగ్రీవం

బజార్ హత్నూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బజార్ హత్నూర్ మండలంలో మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ పర్వం ముగిసింది. మండలంలో మొత్తం 31 గ్రామ పంచాయతీలుండగా ఐదు గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌కు ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలయ్యింది. చింతల సాంగ్వి, డేడ్రా, భూతాయి కే, హర్కయి, కినార్‌పల్లి గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. చింతల సాంగ్విలో కొడప పద్మలత, కినార్ పల్లిలో సూర్యవంశీ నిషాతాయి, భూతాయి(కే)లో సింధు, హర్కయిలో గెడాం సావిత్ర బాయి, డెడ్రా లో కుడ్మేత విజయ సర్పంచ్‌లుగా ఎన్నికయ్యారు.

తొమ్మిది గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం

● 169 వార్డులు ఏకగ్రీవం

నేరడిగొండ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల సందడి నెలకొంది. నామినేషన్ల పరిశీలన, ఉప సంహరణ అనంతరం అధికారులు ఏకగ్రీవమైన స్థానాల వివరాలను వెల్లడించారు. మండలంలో మొత్తం 32 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 9 పంచాయితీల సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమైనట్లు అధికారులు తెలిపారు. ఏకగ్రీవమైన గ్రామ పంచాయితీలివే.. అరేపల్లి, కోర్టికల్, కుంటాల (కె), కుంటాల (బి), లఖంపూర్, రాజురా, వెంకటాపూర్, వాంకిడి, నాగమల్యాల్, వార్డు వివరవాలు మండల వ్యాప్తంగా 252 వార్డులు ఉండగా, ఇందులో రికార్డు స్థాయిలో 169 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 83 వార్డు స్థానాల్లో అభ్యర్థుల మధ్య పోటీ నెలకొంది. ఏకగ్రీవమైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులను గ్రామస్థులు, అధికారులు అభినందించారు.

సర్పంచ్ జీతం గ్రామాభివృద్ధికే ఉపయోగిస్తా

⏩ నర్సాపూర్ సర్పంచ్ అభ్యర్థి బర్కుంట నరేందర్


ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ అభ్యర్థి బర్కుంట నరేందర్

నర్సాపూర్(జి), డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): ఫుట్‌బాల్ గుర్తు నెం.4తో పోటీచేస్తున్న నిబద్ధత కలిగిన తమ జట్టును గెలిపిస్తే నర్సాపూర్ అభివృద్ధికి గోల్ కొట్టడం ఖాయం అనే నినాదంతో వినూత్న రీతిలో ప్రచారం చేస్తున్నారు. గతంలో వీడీసీ ప్రెసిడెంట్‌గా పారదర్శకంగా సేవలు అందించిన బర్కుంట నరేందర్ గ్రామానికి ఆస్పత్రి కోసం నిరాహార దీక్ష చేసిన పోరాట పటిమను చాటుకున్నారు. నరేందర్ అంటేనే బీజేపీ అని ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. బొల్లిగంగారాం, మిట్టపల్లి రాజేందర్, దత్తూరం సుధాకర్, బర్కుంట లక్ష్మణ్, దూసముడి సవీన్, సూరపు సాయి కృష్ణ వంటి ముఖ్య నాయకులు, 14 మంది వార్డు సభ్యుల సహకారం ఆయనకు బలం. గెలిచిన తర్వాత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సహకారంతో గ్రామానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి రోడ్లు, డ్రైనేజీ, ఉపాధి వంటి కీలక అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సర్పంచ్ వేతనాన్ని గ్రామ అభివృద్ధికి ఖర్చు పెడతామని, మేజర్ గ్రామ పంచాయతీలో ఆడ బిడ్డ పుడితే ఐదు వేల ఒక రూపాయి ఇస్తామని ఈ హామీలు నెరవేర్చక పోతే రాజీనామా చేస్తానని బాండ్ పేపర్ రాసి ఇచ్చి తన వినూత్న వ్యక్తిగత నిబద్ధతను చాటుకున్నారు.

పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా

⏩ సర్పంచ్ అభ్యర్థి కలిగేటి స్వప్న లక్ష్మణ్


బోథ్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కలిగేటి స్వప్న లక్ష్మణ్

బోథ్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి): దశాబ్దాల కాలంగా పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న కనీస వసతులు కల్పనకు తనవంతు కృషి చేస్తానని బోథ్ సర్పంచ్ అభ్యర్థి కలిగేటి స్వప్నలక్ష్మణ్ పేర్కొన్నారు. తానుప్రజల సహకారంతో సమస్యల పరిష్కారం దిశగా ముందుకు వెళ్తానన్నారు. ముఖ్యంగా పట్టణంలోని పలు వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు పట్టణ ప్రజలు సుదీర్ఘ డిమాండ్లను పాలకులు ముందు ఉంచుతానన్నారు. తనను సర్పంచ్‌గా ఆదరిస్తే అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కోసం ప్రయత్నించడంతో పాటు జనరల్ డిగ్రీ కళాశాల మంజూరి కోసం పాటు పడతానన్నారు. పట్టణ ప్రజలకు కనీస వైద్యం అందే విధంగా తన వంతు పాత్రపోషిస్తానని పేర్కొన్నారు.పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించడం జరిగిందని ముఖ్యంగా నూతనంగా ఏర్పడిన సాయినగర్ కాలనీ సమస్యలను పరిష్కరించేందుకు తనకున్న అనుభవంతోప్రయత్నించడం జరుగుతుందని తెలిపారు. కరోనా సమయంలో చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలను ప్రజలు మర్చిపోలేరని ప్రజల ఆదరణ అభిమానంతో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని అందుకు ప్రజల మద్ధతు అవసరం అన్నారు. ఇప్పటికే కాలనీలలో తిరిగి సమస్యలను గుర్తించామన్నారు.


ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపెడతా

⏩ ఇచ్చోడ సర్పంచ్ అభ్యర్థి మౌనిక రాథోడ్


ఇచ్చోడలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ అభ్యర్థి మౌనిక రాథోడ్

ఇచ్చోడ, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): విద్యావంతురాలినైన తనను ఆశీర్వదించి, లేడీస్ పర్సు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఇచ్చోడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి మౌనికరాథోడ్ కోరారు.తనకు ఓటు వేయాలని కోరుతు మద్దతుదారులతో కలిసి ఆమె నిర్వహిస్తున్న ప్రచారానికి భారీ స్పందన లభిస్తోంది. గ్రామ సమస్యలపై, జరగాల్సిన అభివృద్ధిపై తనకు పూర్తి పట్టుందని, దృఢ మైన సంకల్పంతో అన్ని అభివృద్ధి పనులు చేసి చూపెడతానని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రతీ ఒక్కరి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని, అచంచలమైన పట్టుదలతో ఇచ్చోడ చివరి ఇంటి వరకు అభివృద్ధి ఫలాలు అందడమే లక్ష్యంగా పనిచేస్తానని మౌనిక రాథోడ్ తెలిపారు. స్వచ్ఛ గ్రామం దిశగా ఇచ్చోడ అభివృద్ధికి కృషి చేస్తానని, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇచ్చోడ పట్టణంలోని వ్యాపార సంస్థల యాజమానులను కలిసి తన లేడీస్ పర్సు గుర్తుకు ఓటు వేయాలని ప్రాధేయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట అనిల్ రాథోడ్, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల శిక్షణలో అధికారుల కీలక ఆదేశాలు


మాట్లాడుతున్న మాస్టర్ ట్రైనర్, హాజరైన అధికారులు

నర్సాపూర్(జి), డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో పుష్పలత, ఎంపీవో తిరుపతిరెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు నవత జ్యోతి, సుమలత, మాస్టర్ ట్రైనర్లు లక్ష్మారెడ్డి, రఫీక్ ఎన్నికల విధి నిర్వహణపై ముఖ్య సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు ప్రతి పోలింగ్ అధికారి సమయపాలన పాటించాలని, పోలింగ్ రోజు నిర్ణీత సమయానికి ముందుగానే కేంద్రానికి చేరుకుని పోలింగ్ సామగ్రిని సరిచూసుకోవాలని తహసీల్దార్ శ్రీకాంత్ ఆదేశించారు. పోలింగ్ కేంద్రంలో తమకు కేటాయించిన డెస్కుల వద్ద తప్పనిసరిగా ఉండాలని, ఓటర్ల గుర్తింపు కార్డులు ఇతర పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఎంపీడీవో పుష్పలత సూచించారు. పోలింగ్‌కేంద్రం వద్ద ఎటువంటి గందరగోళం జరగకుండా ప్రశాంత వాతావరణాన్ని నిర్వహించాలని, సమస్యలు తలెత్తితే తక్షణమే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు నవత జ్యోతి, సుమలత కోరారు. బ్యాలెట్ పెట్టెలు లేదా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు ఇతర ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో అత్యంత జాగ్రత్త వహించాలని మాస్టర్ ట్రైనరు లక్ష్మారెడ్డి, రఫీక్ వివరించిన సాంకేతిక అంశాలు సమస్యల పరిష్కార మార్గాలను గుర్తుంచుకోవాలని అధికారులు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి

తలమడుగు, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా తలమడుగులోని సాయిలింగి గ్రామానికి చెందిన తమల రమేష్ (50) అనే రైతు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. వివరాల ప్రకారం మండలంలోని సాయిలింగి గ్రామానికి చెందిన తమల రమేష్ సోమవారం రాత్రి తన వ్యవసాయ పొలంలోని పంట పొలాలకు నీరు ఇచ్చేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

స్థానిక ఎన్నికల నేపథ్యంలో
మద్యం దుకాణాలు సీజ్

ఉట్నూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): గురువారం జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం సాయంత్రం నుంచి మద్యం అమ్మకాలను నిలిపివేసినట్లు ఉట్నూర్ ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పవార్‌రూప్‌సింగ్ తెలిపారు. మంగళవారం సాయంత్రం ఏజెన్సీలోని ఉట్నూర్ మండలంలో 5 షాపులు, గాదిగూడ మండలం లోకారిలో ఒక షాపు, నార్నూర్ మండల కేంద్రంలో ఒక షాపు, ఇంద్రవెల్లి మండలంలోని ఈశ్వర్‌నగర్ వద్ద ఉన్న రెండు షాపులను సీజ్ చేసినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ పూర్తి అయ్యే వరకు మద్యంషాపులు మూసి ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో



ఉట్నూర్‌లోని వైన్స్‌షాపులకు సీల్ వేసిన ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు

ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్‌లు కొల్లూరి లింగన్న, ఆశన్న, కానిస్టేబుళ్లు స్రవంతి, శ్రావణ్, అజీమ్‌లు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడి

కుబీర్, డిసెంబరు 9(ఆంధ్రజ్యోతి) : మండలంలోని డొడర్న గ్రామంలో మంగళవారం గుడుంబా స్థావరాలపై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిలో భాగంగా 90 లీటర్ల ఎఫ్‌జే వాసు, 12లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆ గుడుంబాను పారబోసినట్లుగా తెలిపారు. సంబంధిత గుడుంబ నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్నందున అక్రమ మద్యం తయారీ, నిల్వ, రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులలు హెచ్చరించారు.


గుడుంబాను పారబోస్తున్న పోలీసులు

రెండేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి నన్ను ఆదరించండి

⏩ మస్కాపూర్‌లో జోరుగా సర్పంచ్ అభ్యర్థి దొనికెని లక్ష్మీ దయానంద్ ప్రచారం


మస్కాపూర్‌లో సర్పంచ్ అభ్యర్థి దొనికెని లక్ష్మీ దయానంద్


ఖానాపూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గత రెండేళ్లలో మస్కాపూర్ గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూసి తనను ఆదరించాలని సర్పంచ్ అభ్యర్థి దొనికెని లక్ష్మీదయానంద్ ప్రజలను కోరుతున్నారు. ఎన్నికల ప్రచారంలో తమ ప్రభుత్వ హయాంలో గ్రామంలో జరిగిన అభివృద్ధి ప్రజలకు వివరిస్తున్నారు. మస్కాపూర్ గ్రామ పరిధిలోని మదుర నగర్‌లో రూ. 70 లక్షలతో డ్రైనేజీలు, సీసీరోడ్లు, రూ.62లక్షలతో మస్కాపూర్ స్కూల్ నుంచి చర్చి వరకు బీటీ రోడ్డు, రూ. 1.22 కోట్లతో గ్రామంలో సీసీ రోడ్డు, డ్రైనేజీల నిర్మాణం, రూ.53 లక్షలతో స్కూల్ బిల్డింగ్‌ల నిర్మాణం చేశామని ప్రజలకు వివరిస్తున్నారు. ఫుట్ బాల్ గుర్తుకు ఓటేసి తనను సర్పంచ్‌గా గెలిపిస్తే రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తానంటున్నారు. గ్రామంలోని చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మారుస్తానన్నారు. మస్కాపూర్ నుంచి గోదావరి వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేసి దారి వెంట విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తానన్నారు. మిగులు రోడ్లన్నింటినీ సీసీ రోడ్డుగా మారుస్తానన్నారు. నీటి సమస్య తలెత్తిన చోట బోర్లు వేసి విద్యుత్ మోటార్లు అమరుస్తామన్నారు. ఆలయాలను అభివృద్ధి చేయడంతో పాటు కుల సంఘాలన్నింటికీ నూతన భవనాలను ఎమ్మెల్యే నిధుల నుండి మంజూరు చేయిస్తానన్నారు. ప్రభుత్వ పథకాలు అందని వారికి దరఖాస్తు చేసుకునేందుకు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తానన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు అందించేందుకు కృషి చేస్తానన్నారు.

విద్యుత్ స్తంభం తొలగించండి


విరిగి పోయిన విద్యుత్ స్తంభం

బోథ్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రం సమీపంలోని రాఘవేంద్ర జిన్నింగ్ ఫ్యాక్టరీ పక్కన ఉన్న విద్యుత్ స్థంబం గత రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వాహనం ఢీకొని విరిగి పోయింది. అయితే విరిగి పోయిన విద్యుత్ స్థంబం తీగలతో వేలాడుతుండగా ఆ శాఖ అధికారులు చూస్తు పోతున్నారు. అయితేవిరిగి పోయిన విద్యుత్ స్థంబం మీదుగా విద్యుత్ సరఫరా లేక పోవడంతో అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.కాగా విద్యుత్ స్థంబం సమీపంలో బస్టాండ్ ఉండడంతో పాటు విద్యుత్ స్థంబం సమీపంలో బస్టాండ్ ఉండడంతో పాటు విద్యుత్ స్థంబం కింది నుంచి విద్యార్థులు వస్తు పోతున్నారు. అనుకొని ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని పలువురు ప్రశ్నిస్తున్నారు.

పెరుగుతున్న చలి తీవ్రత


పొగ మంచులో దస్తురాబాద్ గ్రామం

దస్తురాబాద్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలో చలి తీవ్రత పెరుగుతూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. తెల్లవారు జామున నుంచే దట్టమైన పొగమంచు ప్రదేశాలను ఆవరిస్తుండగా, ఉదయం వేళల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. గత రెండు రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయికి తగ్గిపోవడంతో పల్లెల్లో వణుకు పుట్టిస్తోంది. తెల్లవారు జామున పనులకు వెళ్లే రైతులు, కూలీలు తీవ్ర అసౌకార్యన్ని వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలకు వెళ్లే చిన్నారులు చలితో వణుకుతూ కనిపిస్తున్నారు. చలి తీవ్రత కారణంగా వృద్ధులు, చిన్న పిల్లలు జలుబు, దగ్గు వంటి రోగాల భారిన పడుతున్నారు. చలి తీవ్రత మరికొన్ని రోజులు కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు.

CLASSIFIEDS

HOUSE FOR SALE

★ మంచిర్యాలలోని రెడ్డి కాలనీ రోడ్ నెం.14లో 2 BHK ఇండిపెండెంట్ (నార్త్ ఫేస్) హౌస్ అమ్మకానికి కలదు. సంప్రదించండి. 93985 44348 (ఓనర్స్) AJK-810

Classifieds మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం

ప్రతి రోజూ... క్లాసిఫైడ్స్

ప్రతి 4 లైన్లకు రూ. 190/- అదనపు లైన్‌కు రూ.45/- GST 5% Extra

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, లేక వ్యక్తిగత మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-

ఆదిలాబాద్ : 99854 11291, నిర్మల్ : 80966

బహిరంగ ప్రకటన

ICICI Bank నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007 కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో డిసెంబర్ 20, 2025న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.inలో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. ఒకవేళ రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆదిలాబాద్-రాజీవ్ నగర్	
664857015037	సయ్యద్ ఫయాజుద్దీన్
శాఖ పేరు: ఆరేపేట	
220062000253	జి. రాజేందర్
220062001078	మంగలిపల్లి లలిత
220062001786	పిట్టెల విజయ
220062001826	అజ్జుల లక్ష్మి
శాఖ పేరు: ఆర్మూర్	
069557000067	మహ్మద్ ముబషీరుద్దీన్
069557000106	పొనుగంటి భాస్కర్
శాఖ పేరు: బోయినిపల్లి	
761262002043	పంజాపోలి శివకుమార్
శాఖ పేరు: బండ్లంపేట	
220162001642	మంద లక్ష్మి
శాఖ పేరు: చౌటుప్పల్	
756262000817	గోరు శ్రీనిధి
756262000586	పోలిపురం మహేందర్ రెడ్డి
756262000323	పోలిపురం మహేందర్ రెడ్డి
756262000847	సురేష్ మునుకుంట్ల
శాఖ పేరు: దేశిట్టికాయల	
221862002660	తిప్పరాజు పరమేష్
శాఖ పేరు: ధారూర్	
220362000729	భూపతి తిరుపతి
శాఖ పేరు: గద్వాల్	
092062013127	నరేష్ నరేష్
092062014742	చిట్టెమ్మ చిట్టెమ్మ
శాఖ పేరు: ఘట్‌కేసర్	
179362007076	శివశంకర్ పిండి
శాఖ పేరు: గోదావరిఖని	
068257000112	శ్రీనివాస్ చిన్నంశెట్టి
శాఖ పేరు: గుడిపల్లి	
221962000468	జాజుల లక్ష్మయ్య
శాఖ పేరు: హుజూరాబాద్, తెలంగాణ	
362962006346	లలిత మోతం
శాఖ పేరు: హైదరాబాద్-అమీర్‌పేట్	
754057000025	శీలం రాజశేఖర్
శాఖ పేరు: హైదరాబాద్-చాంద్రాయణగుట్ట	
752657000022	మహ్మద్ జమీల్
శాఖ పేరు: హైదరాబాద్-ఎల్.బి.నగర్	
131462003643	ఫణి సుగుణ
శాఖ పేరు: హైదరాబాద్-మోతీనగర్	
236657000159	వెంకటేష్ అల్లాడ
శాఖ పేరు: హైదరాబాద్-సాగర్ సొసైటీ	
469757000013	కల్ప పులి
శాఖ పేరు: హైదరాబాద్-సైనిక్‌పురి	
232157000066	అమిత్ సింగ్
శాఖ పేరు: హైదరాబాద్-సరూర్‌నగర్	
486457000033	అరి. ప్రశాంత్
శాఖ పేరు: హైదరాబాద్-శివం రోడ్	
236262001567	బొల్లెద్దు శ్రావణ్ కుమార్
శాఖ పేరు: హైదరాబాద్-తిలక్ రోడ్	
453457000012	నిఖిల్ ఎం. షా
శాఖ పేరు: హైదరాబాద్-ఉప్పల్	
041057000137	బోయ రంగస్వామి
041057000138	బోయ రంగస్వామి
శాఖ పేరు: హైదరాబాద్-అల్వాల్	
111762002105	మహేంద్రకుమార్ మొహరావు

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: హైదరాబాద్-అమీర్‌పేట్	
111362004428	జి. సంగీత
శాఖ పేరు: హైదరాబాద్-హస్తినాపూర్	
386657000067	ఉద్‌తుల రవి
శాఖ పేరు: హైదరాబాద్-కళ్యాణ్ నగర్	
111162003137	కృష్ణ కారుణ్య మాదినేని
శాఖ పేరు: హైదరాబాద్-కావూరి హిల్స్	
112062003140	గజ్జల భాస్కర్ రెడ్డి
112057000182	అవినాష్ వర్ర
శాఖ పేరు: హైదరాబాద్-నల్లకుంట	
037057000081	ఇజ్జగిరి జ్యోతిబసు
శాఖ పేరు: హైదరాబాద్-సంతోష్ నగర్	
103557000056	నిమ్మ రుత్విక్ రెడ్డి
103557000063	నిమ్మ రుత్విక్ రెడ్డి
శాఖ పేరు: హైదరాబాద్-శేరిలింగంపల్లి	
131762003292	ఆసిఫ్ పాషా సయ్యద్
శాఖ పేరు: జగిత్యాల	
280862004539	బోయిని నితీష్
280862009205	ఒడ్నాల తిరుపతి
శాఖ పేరు: జమ్మికుంట	
412762004490	కరుపాకల తిరుపతి
శాఖ పేరు: ఖమ్మం-గాంధీ చౌక్	
130862006282	ధనియాకుల నాగేశ్వరరావు
శాఖ పేరు: కోకనవాని పల్లి	
222262000532	గొల్ల అంజనేయులు
శాఖ పేరు: కోరపల్లి	
220662000456	కొప్పుల రామకృష్ణ
220657000021	పొనుగంటి రాజేందర్
శాఖ పేరు: కోరుట్ల	
775557000071	ఆకుల మల్లికార్జున్
775557000163	ముక్కెర అనిరుధ్
775557000190	ముక్కెర అనిరుధ్
775562000767	బల్లె సుమన్
శాఖ పేరు: లక్ష్మీ నగర్	
223162000802	మంగలి అంజయ్య
223162000715	కుర్మ వీరారెడ్డి
శాఖ పేరు: మాదాపూర్	
220762000531	వావతదపుల శేఖర్
220762000817	ముక్కెర సుమలత
220762001109	మామిడి రాజేందర్
శాఖ పేరు: మహబూబ్‌నగర్	
068962032138	బండ్లకిరణ్ గౌడ్ కాటం
శాఖ పేరు: మంచిర్యాల	
061857000104	ఖురేషి ఖలీల్ ఖాన్
శాఖ పేరు: మణికొండ, తెలంగాణ	
322257000039	మహ్మద్ ముజ్తాసిర్ అహ్మద్
322257000189	మహ్మద్ ముజ్తాసిర్ అహ్మద్
శాఖ పేరు: మస్నీపూర్	
222162000175	మధుసూదన్ రెడ్డి కె.
శాఖ పేరు: మెదక్	
069062020655	శ్రీనివాస్ రబ్బ
069062021007	లక్ష్మణ్ బానోత్
069062025376	మాలోత్ గోవింద్
శాఖ పేరు: మెట్పల్	
279862002197	పాయల్ సాహు

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ముధోల్-ఆంధ్రప్రదేశ్	
204562006746	అంకంవార్ సుదర్శన్
204562003336	గైక్వాడ్ మల్లు
204562003796	అనుకూలోళ్ల లక్ష్మీబాయి
శాఖ పేరు: మైదారం	
220962000989	కొమిరిశెట్టి లక్ష్మణ్
శాఖ పేరు: నకిరేకల్	
380062002522	ఉల్లి షైదులు
శాఖ పేరు: నందిగామ్	
223262001041	కొమ్ముల అమర్
శాఖ పేరు: నర్సంపేట	
092162038436	రాజా ముత్యం
శాఖ పేరు: నస్పూర్-సిసిసి క్రాస్‌రోడ్	
802862000069	దురిశెట్టి సాయి ప్రశాంత్
శాఖ పేరు: నిజామాబాద్	
653162007828	షహనాజ్ బేగం
శాఖ పేరు: పెద్దూర్	
221062001082	కర్రెం మహిపాల్
శాఖ పేరు: కుత్బుల్లాపూర్	
130457000055	పులిమడ్డి రాజేశ్వరి
శాఖ పేరు: కుత్బుల్లాపూర్-కొంపల్లి	
180757000103	అల్లు శృతి
శాఖ పేరు: రామచంద్రాపురం-మెదక్	
279562002107	సత్తోళ్ళ జయదేవ్
శాఖ పేరు: రామంతాపూర్	
223462000619	కర్రోళ్ళ బాల్‌రాజు
శాఖ పేరు: రామచంద్రాపురం	
221562000699	కాసాని నవీన్
శాఖ పేరు: సిద్దిపేట	
069162023247	దుంపటి కృష్ణాచారి
069157000030	సయ్యద్ ఖాజా అమీనుద్దీన్
069162021720	సయ్యద్ ఖాజా అమీనుద్దీన్
069162023591	సయ్యద్ ఖాజా అమీనుద్దీన్
069162023398	సయ్యద్ ఖాజా అమీనుద్దీన్
069162023424	మస్కే విజయలక్ష్మి
069157000143	అంబలి కిరణ్
శాఖ పేరు: సిద్దిపేట-మెదక్ రోడ్	
753657000059	మహ్మద్ జావిద్ పాషా
శాఖ పేరు: సింగాపూర్	
221162001212	ఎం.డి.ఖాజిరుద్దీన
శాఖ పేరు: సిరిసిల్ల, తెలంగాణ	
363262008586	మోరల్ వెరసయ్య
శాఖ పేరు: సూర్యాపేట్	
280762009566	తాటికొండ యాదగిరి
శాఖ పేరు: తాండూర్	
379862008815	మహ్మద్ గౌస్
379857000110	టి. సాయి కళ్యాణ్
శాఖ పేరు: వికారాబాద్	
395857000143	శ్రీ సాయిదత్త ఏజెన్సీస్
395862003659	సోమయ్య సోమయ్య
395862003861	ఎడిగి పురుషోత్తం
శాఖ పేరు: వనపర్తి	
131162018138	కొమలి సుదర్శన్ నాయుడు
శాఖ పేరు: జహీరాబాద్	
083662016834	జి. పసన్న లక్ష్మి
శాఖ పేరు: బెంగళూర్ - హెబ్బాల్	
318062000310	శశికళ వై.
శాఖ పేరు: కర్నూల్	
027962018620	ఎస్. పెద్ద సంజీవ నాయుడు

తేది : 10.12.2025

ప్రదేశం: హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, హన్మకొండ, పెద్దపల్లి, మెదక్, కరీంనగర్, జగిత్యాల, వరంగల్, జోగులాంబ (గద్వాల్), ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నిజామాబాద్, నిర్మల్, మంచిర్యాల, రాజన్న (సిరిసిల్ల), సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, నల్గొండ, సూర్యాపేట, భద్రాద్రి (కొత్తగూడెం), ఖమ్మం

సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032. **నిర్వాహక కార్యాలయం:** 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,మస్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 18-12-2025, వేలం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఇంటి.నం.6-7-741&2, 2 వ అంతస్తు,ఖుర్షాపూర్,ఆదిలాబాద్,ఆదిలాబాద్‌జిల్లా,తెలంగాణ

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
ADILDPJ2503050001	VOLLEPU KARTHIK	ADILDPJ2503110009	GAJA NIKITHA
ADILDPJ2506090014	VOLAPU TIRUPATHI	ADILDPJ2506140001	KURRA UMESH

వేలం తేది: 18-12-2025, వేలం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం.5-7-100/5, 1 వ అంతస్తు,అప్పలనర్సయ్య కాంప్లెక్స్, నిర్మల్ - 504106,నిర్మల్ జిల్లా,తెలంగాణ

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
NIRMLPJ2506060002	UPPULA VENU	NIRMLPJ2503170010	KADAMANCHI PRAMOD KUMAR
NIRMLPJ2506060007	SANTOSH CHIRRA	NIRMLPJ2506180002	DYAVARSHETTI NARESH
NIRMLPJ2506090018	KASAM GANGAMANI	NIRMLPJ2506190011	THITHRE VIJAY SINGH
NIRMLPJ2506090019	KASAM GANGAMANI	NIRMLPJ2506250008	KODICHERLA SUNITHA
NIRMLPJ2506100007	PITLA RUKMA	NIRMLPJ2504010007	VIJAY KALLEDA
NIRMLPJ2506100017	RANGARI SAI KUMAR		
NIRMLPJ2506160021	RANGARI SAI KUMAR		


వేలం తేది: 18-12-2025, వేలం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం. 7-8-127, దేవిరోడ్,దేవిమాతఆలయంప్రక్కన,నిజామాబాద్, జిల్లా,నిజామాబాద్-503001,తెలంగాణ

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
BHGALPJ2506040009	ASMA PARVEEN	BHGALPJ2506140012	PURANAM SHIVA KUMAR
BHGALPJ2506060003	THOGATI HARISH	BHGALPJ2503180005	MEKALA SHARADHA
BHGALPJ2506060005	THOGATI HARISH	BHGALPJ2506180011	SUNITHA MEKALA
BHGALPJ2506070004	THOGATI HARISH	BHGALPJ2503250003	BUJJI BHUKYA
BHGALPJ2506070005	THOGATI HARISH	BHGALPJ2507010002	MUDHARAKOLLA DEEPIKA
BHGALPJ2503100004	DONKANTI RAJESH		

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు **శ్రీ రాజ్ కుమార్** సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబందించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 10.12.2025
స్థలం: నిజామాబాద్

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్





దర్శనం కోసం క్యూలో వేచి ఉన్న స్వాములు

సాధువులతో నిండిన బాసర



బాసర అమ్మవారిని దర్శించుకుంటున్న స్వాములు

- త్రయంబకేశ్వర్ నుంచి బాసర వరకు..
- సాధు సంతుల గోదావరి పరిక్రమ యాత్ర
- అమ్మవారిని దర్శించిన 400మంది స్వాములు

బాసర, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): బాసర పుణ్యక్షేత్రం మంగళవారం సాధుసంతులతో పులకరించింది. ఏకంగా 400 మంది స్వాములు బాసర రావడంతో సందడిగా మారింది. గోదావరి నది పరిక్రమ యాత్రలో భాగంగా ఇక్కడికి వచ్చిన స్వాములకు ఆలయ అధికారులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు. మహారాష్ట్రలోని త్రియంబకేశ్వర్, గోదావరి నది జన్మ స్థలం నుంచి ప్రారంభమైన చారిత్రాత్మక గోదావరి నది పరిక్రమ (ప్రదక్షిణ) బాసరకు చేరుకుంది. ఈ పవిత్ర యాత్రలో పాల్గొంటున్న సాధువులు, పీఠాధిపతులకు ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీజ్ఞానసరస్వతి అమ్మవారి ఆలయం వద్ద ఘన స్వాగతం లభించింది. ఎమ్మెల్యే రామరావుపటేల్, ఆలయ అధికారులు, వైదిక బృందం, పూర్ణకుంభంతో స్వాములకు స్వాగతం పలికారు. అనంతరం, రాజేంద్రదాస్ మహారాజ్, సద్గురు శివ్లింగ్ మహారాజ్, శ్రీ కేదారేశ్వర పలుగుట్ల రాములు మహారాజ్ సహాసుమారు 400మంది సాధువులు, పీఠాధిపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్‌పాఠక్, ప్రధానఅర్చకులు సంజీవ్‌పూజారీ వారికి అమ్మవారి హారతి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ ఆధ్యాత్మిక యాత్రలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ఆశీస్సులు పొందారు. స్వాముల రాక సందర్భంగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



స్వాముల ఆశీస్సులు తీసుకుంటున్న భక్తులు

ఫేస్ టు ఫేస్



గ్రామ పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

• జిల్లా ఎస్పీ జానకీ షర్మిల

ప్ర: జిల్లాలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ సిద్ధమైందా?

జ: గ్రామ పంచాయతీ ఎన్నికలను జిల్లాలో ప్రశాంత వాతావరణం నిర్వహించేందుకు పోలీసు శాఖ అన్నిచర్యలు చేపట్టింది. అవసరమైన సిబ్బందితో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేసింది.

ప్ర: జిల్లాలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఏ విధమైన ముందస్తు చర్యలు చేపట్టారు?

జ: ఎన్నికలు శాంతియుతంగా, నిస్పక్షపాతంగా జరిగేలా ముందస్తు చర్యల్లో భాగంగా రౌడీ షీటర్లు, అనుమానిత వ్యక్తులపై ఇప్పటికే బైండోవర్ చర్యలు చేపట్టాం. జిల్లాలోని ప్రతీ గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నాం. తద్వారా ప్రజల్లో నమ్మకం పెంపొందించడమే కాకుండా పోలీస్ హాజరు కట్టుదిట్టమైన భద్రత చర్యలను ప్రజలకు స్పష్టంగా చాటి చెప్పాం.

ప్ర: పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి చర్యలు చేపట్టారు?

జ: ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహారా, క్రమశిక్షణ చర్యలు అమలు చేస్తున్నాం. నిఘాబృందాలు, స్ట్రైకింగ్ ఫోర్స్, మొబైల్ టీమ్‌లు పరస్పర సమన్వయంతో పనిచేసేలా పక్కా ప్రణాళికలు రూపొందించాం.

ప్ర: గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల సందర్భంగా మీరిచ్చే సూచనలు ?

జ: అభ్యర్థులు, పార్టీల కార్యకర్తలు, ఓటర్లు ఎన్నికల నియమాలను తప్పనిసరిగా పాటించాలి. శాంతియుత వాతావరణంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రతీఒక్కరు సహకరించాలని కోరుతున్నాం. ఎలాంటి భయాందోళన లేకుండా ఓటు హక్కు కలిగిన ప్రతీఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.

• నిర్మల్, ఆంధ్రజ్యోతి

జిల్లాలో గ్రామ పంచాయతీ మొదటిదశ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. గురువారం ఉదయం 7గంటలకు 136 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు ప్రారంభం కానున్నాయి. తొలి విడతలో 136 గ్రామ పంచాయతీలకు గాను 16 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు ఏకగ్రీవం కాగా, 120 స్థానాల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అలాగే 1,072 వార్డులకు గాను 474 వార్డులు ఏకగ్రీవం కాగా, మిగిలిన 598 ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల నిర్వహణకు పోలీసు శాఖ సిద్ధమైంది. బందోబస్తుకు అవసరమైన చర్యలు చేపట్టింది.

మొదటి విడతకు రంగం సిద్ధం



- రేపే తొలి విడత ఎన్నికలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం
- నేటి ఉదయం నుంచే సిబ్బందికి ఎన్నికల సామగ్రి పంపిణీ
- అన్ని పోలింగ్ స్టేషన్‌ల వద్ద భారీ బందోబస్తు
- 120 సర్పంచ్ స్థానాలకు ప్రస్తుతం 659 మంది అభ్యర్థులు
- 594 వార్డు స్థానాల కోసం బరిలో 1,373 మంది

నిర్మల్, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): ఖానాపూర్ నియోజకవర్గంలోని దస్తూరాబాద్, కడెం, పెంబి, ఖానాపూర్ మండలాలతోపాటు నిర్మల్ నియోజకవర్గంలోని మామడ, లక్ష్మణచాంద మండలాల్లో ప్రస్తుతం మొదటి దశ ఎన్నికలు నిర్వహిస్తున్నారు. అయితే ఎన్నికలకు ఒక రోజు ముందుగానే సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్‌లకు చేరుకోవాల్సి ఉంటుంది. ఇప్పటికే రిటర్నింగ్ అధికారులతో పాటు పీఓలు, ఓపీఓలకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి కావడమే కాకుండా అపాయింట్‌మెంట్ ఆర్డర్‌లను కూడా జారీ చేశారు. అయితే వీరికి బుధవారం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ల వద్ద కేటాయించబడ్డ పోలింగ్ కేంద్రాల వివరాలు అందనున్నాయి. దీంతో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ల నుంచి ఎన్నికల సామాగ్రిని తీసుకొని పోలింగ్ కేంద్రాల వద్దకు బయల్దేరనున్నారు. ఎన్నికల సిబ్బందిని పోలింగ్ కేంద్రాల వద్దకు చేర్చేందు కోసం సంబంధిత అధికారులు అన్నిరకాల ఏర్పాట్లు చేశారు. అలాగే ఆయా గ్రామపంచాయతీల్లోని పోలింగ్ కేంద్రాల్లో కూ డా ఏర్పాట్లు పూర్తయ్యాయి. మొదటి దశ ఎన్నికలు ముగియగానే 14వ తేదీన రెండో దశ ఎన్నికలకు సంబంధించి సిబ్బందిని ముందుగానే కేటాయించారు. ఇదిలా ఉండగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు. ఇప్పటికే కొన్ని సమస్యాత్మక కేంద్రాల వద్ద ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ఎస్పీ జానకీ షర్మిల ఆధ్వర్యంలో భద్రత చర్యల కోసం ప్రత్యేక రూట్‌మ్యాప్ రూపొందించారు.

16 పంచాయతీల్లో ఏకగ్రీవం

మొదటి విడత ఎన్నికలకు సంబంధించి 136 గ్రామ పంచాయతీలకు గాను 16 గ్రామ పంచాయతీల్లో ఇప్పటికే ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఈ గ్రామ పంచాయతీల్లో ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో అక్కడి ఎన్నికను ఏకగ్రీవంగా ప్రకటించారు. అలాగే తొలిదశ కింద 1,072 వార్డులకు గాను 474 వార్డులు కూడా ఏకగ్రీవం అయ్యాయి. వీటిని మినహాయించి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏకగ్రీవాలు పోనూ 120 సర్పంచ్ స్థానాలకు ప్రస్తుతం 659 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. కాగా 598 వార్డు స్థానాల కోసం 1,373 మంది బరిలో నిలిచారు. వార్డుస్థానాలకు రిజర్వేషన్‌లతోపాటు ఇతర కారణాలతో ఏడుచోట్ల నామినేషన్‌లు దాఖలు కాలేదు.

రెండో విడతకు ముందస్తు ఏర్పాట్లు

ఈనెల 14న ఏడు మండలాల పరిధిలోని 131 గ్రామ పంచాయతీల్లో జరగనున్న రెండో విడత ఎన్నికల కోసం సైతం అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. రెండో విడత కింద నిర్మల్ నియోజకవర్గంలోని నిర్మల్ రూరల్ మండలంతోపాటు సోన్, సారంగాపూర్, దిలావర్‌పూర్, నర్సాపూర్(జి) మండలాలు అలాగే ముథోల్ నియోజకవర్గంలోని లోకేశ్వరం, కుంటాల మండలాల్లో కూడా మొదటిదశ కింద గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తున్నారు. కాగా రెండో విడత కింద 131 గ్రామ పంచాయతీలకు గానూ 10 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. అలాగే 1170 వార్డులకు గానూ 430 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మొత్తం 121 సర్పంచ్ స్థానాలకు 424 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అలాగే 735 వార్డు మెంబర్‌ల పదవుల కోసం 1998 మంది పోటీలో నిలిచారు. ఐదు వార్డు స్థానాలకు రిజర్వేషన్‌లతో పాటు ఇతర కారణాల వల్ల నామినేషన్‌లు దాఖలు కాలేదు.

భారీ పోలీసు బందోబస్తు

మొదటిదశ, రెండోదశ ఎన్నికలకు పోలీసులు భారీ బందోబస్తు చర్యలు చేపడుతున్నారు. ఇప్పటికే గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘాను సారించడమే కాకుండా ప్రత్యేక బందోబస్తును నిర్వహిస్తున్నారు. దీంతోపాటు జిల్లా అంతటా 30 పోలీస్‌యాక్ట్‌ను అమలు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను చేపట్టి జనసమీకరణ జరగకుండా చర్యలు చేపడుతున్నారు. ఎన్నికలకు ఒక రోజుతోపాటు ఎన్నికల రోజు మద్యం, నగదు పంపిణీ జరగకుండా పోలీసులు 24గంటల పాటు బందోబస్తు చేపడుతున్నారు. ఎస్పీ జానకీషర్మిల ఇప్పటికే అన్నిస్టేషన్ అధికారులతో పలుసార్లు సమీక్షలు జరిపి రూట్‌మ్యాప్‌ను రూపొందించారు.



ఆలయానికి హుండీని అందజేస్తున్న దృశ్యం

అడెల్లి ఆలయానికి హుండీల విరాళం

సారంగాపూర్, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): మండలంలో ప్రసిద్ధిగాంచిన అడెల్లి మహాపోచమ్మ ఆలయానికి నిర్మల్ పట్టణానికి చెందిన ఆదుముల్లా వనితా, భీమేష్ దంపతులు హుండీలను విరాళంగా అందజేశారు. అనంతరం ఆలయంలో ఒమక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి శ్రీనివాస్ అమ్మవారికి హారతిచ్చి తీర్థప్రసాదాలను అందజేసి శాలువాలతో సన్మానించారు. ఈయనవెంట ఆలయ చైర్మన్ భోజాగౌడ్, లక్కడి జగన్‌మోహన్‌రెడ్డి, దశరథ్ రాజేశ్వర్, ఉట్ల రాజేశ్వర్‌లతో పాటు ఆలయ సిబ్బందిలు ఉన్నారు.

తానూర్‌లోని మూడు గ్రామాల సర్పంచ్‌లు ఏకగ్రీవం

తానూర్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బామ్నితండా, హిప్నెల్లితండా, కోలూర్ తండాల సర్పంచ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బామ్నితండా సర్పంచ్‌గా రోహిదాస్, హిప్నెల్లి తండా సర్పంచ్‌గా రాథోడ్ సంతోష్, కోలూర్ తండా సర్పంచ్‌గా నిర్మల బాయి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బామ్నితండా సర్పంచ్ రోహిదాస్‌ను మంగళవారం మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. గ్రామప్రజల సమస్యలను పరిష్కరించి గ్రామాభివృద్ధికి పాటు పడతామని సర్పంచులు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, నాయక్ ఆర్ పుండలీక్, కారోబారి అప్పారావు, డావు జాదవ్ మాన్సింగ్, ఉప సర్పంచ్ జాదవ్‌అమర్ సింగ్, పవర్ గ్రామపెద్దలు, తండావాసులున్నారు.

ఈవీఎం గోదాంల తనిఖీ

నిర్మల్ చైన్‌గేట్, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్ సమీపంలోగల ఈవీఎం గోదాం కేంద్రాన్ని మంగళవారం కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీచేశారు. అన్ని రిజిస్టర్లను కలెక్టర్ తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. ఎల్లప్పుడు అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఈవీఎం గోదాంను పరిశీలిస్తున్న కలెక్టర్

సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి



మున్సిపల్ డీఈ సంతోష్‌కు వినతిపత్రం అందచేస్తున్న బీజేపీ ప్రతినిధులు

భైంసా, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న వీధి దీపాలు, నీటి పైప్‌లైన్ లీకేజీ సమస్యలను సత్వరమే పరిష్కారించాలని బీజేపీ ప్రతినిధుల బృందం మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ జాదవ్ సంతోష్‌కు విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు సంబంధిత విషయంలో బీజేపీ ప్రతినిధులు కాసరోళ్ల ప్రవీణ్ కుమార్, బండారి దిలీప్ నేతృత్వంలోని పార్టీ శ్రేణులు మున్సిపల్ మున్సిపల్ కార్యాలయంలో డీఈకు వినతిపత్రం అందచేశారు. కిసాన్‌గల్లీ, నేతాజీ నగర్, గట్టు మైసమ్మ గల్లీ, పురాణ బజార్ కాలనీ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను వివరించారు. ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలిపారు. కాలయాపనకు తావులేకుండా సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని వెల్లడించారు. ఇందులో ఆయా కాలనీల పార్టీ ప్రతినిధులు కారిగిరి గోవర్ధన్, చొప్పరి వెంకటేష్, బాచ్పెల్ల మధు, అమేడ శేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

టెక్నికల్ సిబ్బందికి అవగాహన



కుంటాలలో పోలింగ్ సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న అధికారులు

కుంటాల, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): ఈనెల 14న జరుగనున్న 2వ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం స్థానిక రైతు వేదికలో సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వనజ, ఎంపీవో రహీం, మాస్టర్ ట్రైనర్‌లు ఎల్లన్న, సాయికృష్ణలు పాల్గొని ఎన్నికలలో విధులు నిర్వహించే పీవో, ఏపీవోలతో పాటు అన్ని రకాల సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ బాక్సులను కేంద్రానికి చేర్చే సమయం నుండి పోలింగ్ విధానం, ఓట్ల లెక్కింపు, గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించే వరకు చేపట్టవలసిన పద్ధతులపై అవగాహన కల్పించారు.

కిక్ బాక్సింగ్‌లో కేజీబీవీ విద్యార్థిని ప్రతిభ



గోల్డ్ మెడల్ సాధించిన కేజీబీవీ విద్యార్థిని అక్షయ

దిలావర్‌పూర్, డిసెంబరు9 (ఆంధ్రజ్యోతి): ఖేల్ ఇండియా రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో దిలావర్‌పూర్ కేజీబీవీ విద్యార్థిని ప్రతిభ కనబరిచింది. ఈ నెల 6, 7 తేదీల్లో సంగారెడ్డిలో జరిగిన కిక్ బాక్సింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో కేజీబీవీలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎం.అక్షయ పాల్గొని తొలిస్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కేజీబీవీ ఎస్‌వో అపర్ణ, కేజీబీవీ ఉపాధ్యాయులు ప్రతిభ కనబరిచిన అక్షయను అభినందించారు.

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



ఓలా గ్రామంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

- భైంసా ఏఎస్పీ రాజేష్ మీనా

కుంటాల, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా జరుపుకోవాలని భైంసాఏఎస్పీ రాజేష్‌మీనా అన్నారు. మంగళవారం కుంటాల మండలంలోని ఓలా గ్రామంలో పోలీసుల కవాతు నిర్వహించారు. ఓలా గ్రామంలో ప్రధాన వీధుల గుండా కవాతు నిర్వహించిన అనంతరం ఆయన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలందరూ స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావీయకుండా పోలీసు వారికి సహకరించాలన్నారు. ఎన్నికల సందర్భంగా మండలంలో ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు అనుమతి లేదన్నారు. పోలీసు సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని ప్రజలు సిబ్బంది సేవలను వినియోగించుకొని వారికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ నైలు, ఎస్సై అశోక్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురు సర్పంచ్ అభ్యర్థుల చేరిక



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

నిర్మల్‌రూరల్, డిసెంబరు 9 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో చేరికలు జోరుగా సాగుతున్నాయి. మండలంలోని రాణాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ సర్పంచ్ అభ్యర్థి జీవన్ నాయక్ బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 50 మందితో కలిసి వచ్చిన ఆయన మంగళవారం కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ నిర్మల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరిరావు సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, నాయకులు

కాంగ్రెస్‌లోకి మాజీ బీజేపీ మండల అధ్యక్షుడు

పెంబి: బీజేపీ పెంబి మండల మాజీ అధ్యక్షుడు తులాల సదాశివ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రాజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సల్ల స్వప్నిల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సమక్షంలో మంగళవారం ఖానాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆయన వెంట మాజీ బీజేపీ ప్రధాన కార్యదర్శి భూక్యా రాజు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పుప్పాల శంకర్, జగన్ రావు, నారాయణ, తోట సత్యం, తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి కూచాడి శ్రీహరిరావు